


జ్యోతి ప్రజ్వలన చేసి బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న డిఫెన్స్ అకౌంట్స్ అదనపు కంట్రోలర్ జనరల్ పీఎన్ సుకూల్

# 9వ జాతీయ డీఏడీ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

**అల్వాల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి):** డిఫెన్స్ అకౌంట్స్ స్పోర్ట్స్ కంట్రోలర్ బోర్డు ఆధ్వర్యంలో సీడీఏ సికింద్రాబాద్‌లో నిర్వహిస్తున్న 9వ జాతీయ డిఫెన్స్ అకౌంట్స్ డిపార్టుమెంట్ బ్యాడ్మింటన్ పోటీలను అదనపు కంట్రోలర్ జనరల్ సుకూల్ సోమవారం ప్రారంభించారు. ఈ పోటీలను నాలుగు రోజుల పాటు రైల్వే రిక్రియేషన్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. దేశం నలుమూల ఉన్న 36 కంట్రోలర్ కార్యాలయాల నుంచి మొత్తం 145 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. వీరిలో 106 మంది పురుషులు, 39 మంది మహిళలు ఉన్నారు. సుకూల్ మాట్లాడుతూ.. డిఫెన్స్ అకౌంట్స్ డిపార్టుమెంట్‌లో స్పోర్ట్స్ కంట్రోలర్ బోర్డు క్రీడాకారులకు అందించనున్న వివిధ రకాల ప్రోత్సాహకాలను వివరించారు. అంతకు ముందు సికింద్రాబాద్ సీడీఏ కంట్రోలర్ రాంబాబు మాట్లాడుతూ... హైదరాబాద్ నగరం బ్యాడ్మింటన్‌లో ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారు చేసిందన్నారు.

Scanned by CamScanner